పట్నంలో పటోళ్ల పెళ్ళిసందడి...

నారాయణఖేడ్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ః నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కుమారుడు అనురాగరెడ్డి పెళ్లి హైదరాబాద్‌లోని నాగులవట్టిపల్లి ఐ ఫంక్షన్ హాలో ఆదివారం అంగరంగ వైభావంగా జరిగింది.

ఈ వివాహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్ , ఉత్తమకుమార్ రెడ్డి, దామోదర్ రాజనరసింహ, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యేలలు , ప్రముఖ వ్యాపార వేత్తలు, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్, మాజీ ఎమ్మెల్యే విజయ్ పాలరెడ్డి, టీపీసీసీ మెంబర్ యువ నాయకుడు కర్నె శ్రీనివాస్, కుటుంబ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ,వివిధ పార్టీల న్నాయకులు, బంధువులు, కిష్ట రెడ్డి అభిమానులు, పార్టీ కార్య కర్తలు తదితరులు పెద్ద ఎత్తున ఎట్టి విహహ కార్యక్రమానికి విచ్చేస వధూ,వరులను ఆశీర్వాదించారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు.

భక్తులతో కిటకిటలాడిన
మగ్దుంపల్లి శివాలయం గుట్ట

కనులవిందుగా భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి కళ్యాణోత్సవం

మునిపల్లి,ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): మునిపల్లి మండలం కంకోల్,మగ్దుంపల్లిలో ఆదివారంనాడు శివాలయంగుట్ట భక్తులతో కిటకిటలాడింది.శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం శివనామ స్మరణతో కనుల పండువగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి భక్తులు తాండోపతండాలుగా తరలిరావడంతో మగ్దుం పల్లిలో జాతరను తలపించింది.మహిళలు,యువకులు,పిల్లలు స్వచ్ఛందంగా తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.నూతన ఆలయ నిర్మాణం,విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలల్లో భాగంగా గతనాలుగు రోజులుగా మండలంలోని వివిధ గ్రామాలతో పాటు సదాశివపేట,సంగారెడ్డి,జహీరాబాద్,కోహీర్,రాయికోడ్ మండలాల నుండి భక్తులు హాజరయ్యారు.శనివారం నాడు భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి,గణపతి విగ్రహాలను,ధ్వజస్థంభాన్ని ప్రతిష్టించారు.ఆదివారం నాడు భ్రమరాంబ, మల్లిఖార్జునస్వామిల కళ్యాణ మహోత్సవం అగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిచ్కుంద,బర్దీపూర్ అవధూతగిరి,ధనశ్రీ, కొండాపూర్,తంగెడపల్లి ,ముంగి,కౌలాస్ మఠాల పీఠాధీపతులతో పాటు రంజోల్ రాచయ్యస్వామి, శివవంకరయ్య స్వామిలు హాజరై పూజాదికార్యక్రమాలు నిర్వహించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి అధ్యక్ష,ఉపాధ్యక్షులు చెల్మెడ వీరన్న పాటల్,శేఖర్ పాటిల్‌లు ఏర్పాట్లు నిర్వహించారు.గత 19 తేది నుండి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కంకోల్,మగ్దుంపల్లి గ్రామస్థుల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తయినట్టు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.ఈ ఆలయం జాతీయ రహదారికి సమీపంలో వుండటంతో ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతుందని వారు ఆకాంక్షించారు.

పోగు చేసిన మట్టి తవ్వకాలు

గుండ్ల మాచనూరు పరిధిలో ..
జోరుగా అక్రమ మట్టితవ్వకాలు

హత్నూర, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: హత్నూర మండలం గుండ్ల మాచనూర్ రెవెన్యూ గ్రామం పరిధి నుంచి అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయని అయి నా సంబంధిత అధికారులు పట్టించు కోవడంలేదని స్థానికులు పలువురు ఆరోం స్తున్నారు. అక్రమఇసుక తయారు చేయ డానికి ఉపయోగించే మట్టిని తీయడానికి భూములను లీజుకు తీసుకొని తవ్వకాలు సాగిస్తున్నారని వీటిని మరో చోటికి తరలించి అక్రమంగా ఇసుకను తయారు చేస్తూ,, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని వారు ఆరోపించారు .ఇదే విషయాన్ని స్థానిక సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వారు అరో పిస్తున్నారు. ఈ విషయమై గుండ్ల మాచనూర్ జిపిఓ సత్యనారాయణను వివరణ కోరగా ఇక్కడ మట్టి నడుస్తున్న విషయాన్నిపై అధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చానని ఆయన తెలిపారు.

అక్రమ మట్టి తరలిస్తున్న టిప్పర్లు సీజ్

నలుగురిపై క్రిమినల్ కేసు నమోదు

హత్నూర, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: హత్నూర మండలం గుండ్ల మాచనూర్ నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న నాలుగు టిప్పర్‌లను శనివారం అర్ధరాత్రి పట్టుకొని స్వాధీనం చేసుకొని, నలుగురు డ్రైవర్లు, ఓనర్లపై వాల్టా చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి ఆదివారం తెలిపారు. మట్టి అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి స్వాధీనం చేసుకొని, మహారాష్ట్రకు చెందిన డ్రైవర్లు హనుమంతు, విట్టల్ లక్ష్మణ్, నర్సాపూర్ మండల్ తుల్జారాం పేటకు చెందిన పవన్, హత్నూర మండలం లక్మ తండా కు చెందిన దశరథ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.

క్రికెట్ జట్టుకు బ్యాటు,వికెట్లను అందిస్తున్న దృశ్యం

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

సదాశివపేట,ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): శ్రీకృష్ణ నగర్ కాలనీలోని త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు క్రికెట్ పోటీలు ఆదివారం నిర్వహించడం జరిగింది, వాళ్లు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, ఆటలు జీవితంలో ఒక భాగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయులు నియమించాలని కోరారు, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు క్రికెట్ బ్యాటును, వికెట్లను అందించడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఆరో వార్డు స్థానిక బిఆర్ఎస్ నాయకుడు నాగుల విజయ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అనిల్, ఉషు కోచ్ ముజీబ్ ,మన్సూర్ , నిర్వాహకులు మహేష్, బన్నీ, రాజు ,నవీన్ ,వెంకట్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభం కాకముందే కూలుతున్న పల్లె దావాఖానా..!

-బాత్రూంలో నీళ్లు కరువు.. రోగులకు అవస్థలు

- అరకొర వసతులతో వైద్యసేవలు.. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

అక్కన్నపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మండలంలోని మల్లంపల్లి గ్రామంలో నిర్మించిన పల్లె దావాఖానా, ప్రారంభం కాకముందే శిథిలావస్థకు చేరిందని గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలనే ఉదేశ్యంతో నిర్మించిన ఈ దావాఖానా, కనీస మౌలిక వసతులు లేకపోవడంతో ప్రశ్నార్థకంగా మారింది.దావాఖానాలో బాత్రూం, తాగునీటి సౌకర్యం పూర్తిగా లేకపోవడం వల్ల రోగులు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో రోగులు గ్రామపంచాయతీ బాత్రూంనే వినియోగించాల్సిన దుస్థితి నెలకొంది. పైగా భవనంలోని తలుపులు, కిటికీలు పగిలి పోవడంతో భద్రత కూడా లేకుండా పోయిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దావాఖానాలో మౌళిక వసతులు లేని బాత్రూం దృశ్యం

ప్రారంభానికి ముందే భవనం దెబ్బతినడం వెనుక నిర్మాణ నాణ్యత లోపాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిధులతో నిర్మించిన పల్లె దావాఖానా ఈ స్థితికి చేరుకోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం అరకొర వసతులతోనే వైద్య సేవలు అందుతున్నాయని వైద్య అధికారులు పేర్కొంటున్నప్పటికీ, రోగుల భద్రత, సౌకర్యాలపై స్పష్టత లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి దావాఖానాకు బాత్రూం, తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు కొత్త తలుపులు, కిటికీలు ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే దావఖానాను సందర్శించి మరమ్మత్తులు చేపట్టి పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని స్థానికులు గట్టిగా కోరుతున్నారు.

మల్లంపల్లిలోని పల్లె దావాఖానా దృశ్యం

వాయు,నీటి కాలుష్యంతో ప్రజల ఆరోగ్యానికి ముప్పు

- కొండాపూర్ మండలంలో బీర్ కంపెనీల నిర్లక్ష్యం - అధికారుల మౌనం

కొండాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : కొండాపూర్ మండలం మల్లెపల్లి, చర్ల గోపులారం, గుంతపల్లి, ఎదురు గూడెం, పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన బీర్ కంపెనీలు, కూల్ డ్రింక్స్ కంపెనీలు, రబ్బరు టైర్ల కంపెనీల వల్ల వాయు, నీటి కాలుష్యం తీవ్రంగా పెరుగుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీర్ కంపెనీలలో క్లీనింగ్ చేసిన తర్వాత విడుదలయ్యే మురుగు నీరు, రసాయన కాలుష్య నీటిని మోరీల ద్వారా డ్రైన్‌లోకి వదిలి, మల్లెపల్లి చెరువులోకి చేరుస్తున్నారని మల్లెపల్లి, చర్ల గోపులారం గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ అంశాన్ని ఎన్నోసార్లు దినపత్రికల ద్వారా, వివిధ రూపాల్లో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెర్ల గోపులారం రైతుల భూముల్లో పంటలు నష్టపోయిన విషయాన్ని కూడా కంపెనీ యజమానులకు పలుమార్లు తెలియజేసినా, వారు పట్టించుకోలేదని రైతులు వా పోతున్నారు.మల్లెపల్లి చెరువులోకి చేరుతున్న కాలుష్య నీరు అక్కడి నుంచి మల్కాపూర్ పెద్ద చెరువుకు ప్రవహించడంతో మొత్తం ప్రాంతం నీటి కాలుష్యంతో మునిగిపోతోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వాటర్ పొల్యూషన్ బోర్డ్, వాయు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఈ పరిస్థితిని పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.కాలుష్య నీరు తాగడం వల్ల ప్రజలు అనేక రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని, చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, కాలుష్యం సృష్టిస్తున్న కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, శుద్ధి చేసిన నీటినే విడుదల చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వాయు జల కాలుష్యంతో నిండిపోయిన ప్రాంతం

అంగరంగ వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

కళ్యాణంలో పాల్గొన్న నాయకులు

సదాశివపేట,ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): వారి కళ్యాణ వైభోగం చూడడానికి రెండు కళ్ళు చాలవు అన్నట్లుగా.. జంగమయ్యలు వేదమంత్రాలు పటిస్తుండగా మంగళ వాయిద్యాలు, సన్నాయిల సరిగమల నడుమ అశ్విని నక్షత్ర యుక్త శుభలగ్నంబున ఆ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పురోహితులు బసవరాజ్ స్వామి మహేష్ స్వామి వేదమంత్రాలు పాటిస్తుండగా, పులిమామిడి వీరేశం, కనిగిరి శంకర్ గౌడ్ దంపతులు వధూవరుల తరఫున వివాహ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి కౌన్సిలర్ ఉల్లిగడ్డ ఉమారాణి, ఫన్నీ కృష్ణ, పులిమామిడి మమత రాజు, కొత్త గొల్ల శేఖర్ దంపతులు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, హాజరై స్వామి వారి దీవెనలు పొందారు. వివాహ అనంతరం వచ్చిన భక్తులకు పూర్వ విద్యార్థుల మిత్రబృందం ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల మిత్ర బృందానికి ఆ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులందరూ ఆశీర్వదించారు. దైవ కార్యక్రమాన్ని చేయడంలో ఎంతో ఆనందంగా ఉందని 1983 84 బ్యాచ్ పూర్వ విద్యార్థుల మిత్రులు అన్నారు.

మాట్లాడుతున్న శ్యాంప్రసాద్ లాల్

హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తా

హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: తాను ఎక్కడ, ఏస్థాయిలో ఉన్నా హుస్నాబాద్ అభి వృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయం సంస్థ అదనపు కార్య దర్శి జీవి శ్యాంప్రసాద్‌లాల్ అన్నారు. హుస్నాబాద్ లో పౌరసమాజం పక్షాన స్థానికుడైన శ్యాంప్రసాద్ లాల్ ఐఏఎస్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆర్య వైశ్య భవన్‌లో పౌరసమాజం, పట్టణవాసులు ఘనం గా సన్మానించారు. తాను ఈ స్థాయికి ఎదగడానికి హుస్నాబాద్ గురువులు, తల్లిదండ్రులు, ప్రజల సహకారమేనని, అందరికీ రుణపడి ఉంటాను అన్నా రు. హుస్నాబాద్ మొట్టమొదటి ఐఏఎస్ గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉన్నానని ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, మాజీ చైర్ పర్సన్ ఆకుల రజిత, స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు పందిళ్ళ శంకర్, మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడం లింగమూర్తి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోమటి సత్యనారాయణ, ఎంఈఓ మనీలా, పట్టణ ఆర్యవైశ్య సంఘం, విశ్రాంత ఉద్యోగుల సంఘం, పట్టణ పద్మశాలి సేవా సంఘం, శ్రీ సరస్వతి శిశు మందిర్, డివిజన్ ప్రెస్ క్లబ్, స్ఫూర్తి అసోసియేషన్ సభ్యులు, జన జాగృతి సంస్థ, బడి సోపతులు, ప్రముఖులు

నృత్యాలు చేస్తున్న విద్యార్థినిలు

సెయింట్ మేరీస్ పాఠశాలలో ఘనంగా సిల్వర్‌జూబ్లీ వేడుకలు

గజ్వేల్, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త): సెయింట్ మేరీస్ పాఠశాలను స్థాపించి 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా రెండు రోజుల పాటు పాఠశాల ఆవరణలో సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి, రాష్ట్ర ట్రస్మ అధ్యక్షుడు మధుసూదన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో 2001 సంవత్సరంలో పాఠశాలను స్థాపించడం జరిగిందని, తమ పాఠశాలలో ఎందరో విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరినట్లు తెలిపారు.

పాఠశాలలో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. 25 సంవత్సరాల పాటు తమ పాఠశాలలో విద్యార్థులకు చదువును అందించడం గర్వకారణంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు. గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయని, విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మ కోశాధికారి రాఘవేంద్రరెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి, డాక్టర్ చేతిరెడ్డి విజయేందర్‌రెడ్డి, శాలిని, పాఠశాల డైరెక్టర్ థామస్‌రెడ్డి, ట్రెజరర్ మూర్తిరెడ్డి, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్న తలసాని శ్రీనివాస్

బిఆర్ఎస్ సర్కార్ హయాంలోనే
మల్లన్న ఆలయం అభివృద్ధి

కొమురవెల్లి,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : బిఆర్ఎస్ సర్కార్ అధికారంలో ఉన్నంత కాలం శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధిలో ముందుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆదివారం కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ కుటుంబం తాతలకాలం నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి కొమురవెల్లికి వస్తున్నామన్నారు. అప్పట్లో కనీస అవ సరాలు లేవని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే తానుమంత్రిగా తమ కులదైవం మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి కోసం అప్పటి మంత్రిహరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. కెసిఆర్, హరీష్‌రావుల ప్రత్యేక కృషితోనే స్వామి వారి ఆలయం 50 యేండ్లలో జరగని అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండు యేండ్లు గడిచిపోతున్న బిఆర్ఎస్ హయాంలో 70 శాతం పూర్తి చేసిన కాటేజ్ నిర్మాణాలు నేటికి పూర్తి కాలేదన్నారు. వెంటనే 50 గుతల కాటేజ్‌ల నిర్మాణాలు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ నిర్మిస్తామని చెప్పిన వంద గదులను నిర్మించి ఇవ్వాలన్నారు. ఆ రోజుల్లో రూ.20 లక్షల ఆదాయం ఉన్న మల్లన్న ఆలయం నేడు రూ.20 కోట్లకు పైగా చేరుకుందన్నారు. బిఆర్ఎస్ హయాంలో దేవుని ఆదాయం దేవునికే చెందేలా జిల్లా మంత్రిగా పని చేసిన హరీష్‌రావు ప్రత్యేక కృషితో స్వామి వారికి బంగారు కిరీటం చేయించమన్నారు. మల్లన్న ఆలయ ఆదాయాన్ని భక్తుల సౌకర్యాల కోసం వినియోగించాలన్నారు. కెసిఆర్ సిఎంగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఈ ప్రాంత మీదుగా రైల్వే లైన్ తీసుకువచ్చారని తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ నిర్మించడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్‌ను ప్రారంభించి రైల్ ఇక్కడ ఆపాలన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నిస్తూ వెంటనే సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రైల్వే స్టేషన్ ప్రారంభించాలన్నారు.

పోలీసుల అదుపులో ..
గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

పాపన్నపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ః బాన్సువాడ వెళుతున్న క్రమంలో అడ్డుకున్న పోలీసులు పెద్ద శంకరంపేటలో ఉద్రిక్త పరిస్థితులు పెద్ద శంకరంపేట బాన్సువాడలో జరుగుతున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా హైదరాబాదు నుండి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వెళ్తున్నారని సమా చారం అందడంతో మెదక్ డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట పట్టణ సమీపంలోని రెస్టారెంట్ వద్ద ఆదివారం పోలీసులు రాజాసింగ్ ను అడ్డుకొని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు.

దీంతో పట్టణంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ను పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ కు తరలించారని విషయం తెలవడంతో మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. హిందూ సంఘాల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట బైఠా యించి రాజాసింగ్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాన రహదారిపై అంబేద్కర్ చౌరస్తా వద్ద బైఠయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై హైదరాబాదు నుండి పిట్లం బిచ్కుంద వైపు వెళ్తున్న బస్సు ఆగి ఉండడంతో ఆందోళన చేస్తున్నవారు బస్సు అద్దంపై గుద్దడంతో బస్సు అద్దాలపై పగులు ఏర్పడ్డాయి. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ను పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ నుండి పోలీసులు హైదరాబాద్ కు తరలిస్తుండగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడారు.

ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ తాను నిర్మల్ జిల్లాలోని ఓ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణకు వెళ్తున్న సమయంలో పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారని వివరించారు.. అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి, పెద్ద శంకరంపేట అల్లాదుర్గం, రేగోడు ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి, శంకర్, పోచయ్యలు తమ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.

మాట్లాడుతున్న ఎసిపి సంజయ్

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సైఫాబాద్ ఎసిపి సంజయ్

రవీంద్రభారతి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : నగరంలో నానాటికీ పెరిగి పోతున్న సైబర్ నేరాలపట్ల ప్రజలు, యువత ముఖ్యంగా విద్యార్థులు, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సైఫాబాద్ ఏసీపి సంజయ్ సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన జాగరూకత చేసే లక్ష్యంతో సైఫాబాద్ పోలీసులు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నిర్వహించిన సైబర్ క్రైమ్ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పిఎస్ ఎస్‌హెచ్‌ఓ ఎ.సీతయ్య, ఎస్.ఐ నవీన్ ఇతర పోలీసు సిబ్బందితో కలిసి లక్డీకాపూల్ లోని కంగార్ కిడ్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు నిత్యం జరిగే సైబర్ మోసాలపట్ల దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా క్రెడిడ్ కార్డు పరిమితి పెంపు పేరుతో జరిగే మోసాలను ఆయన వివరించారు. ముఖ్యంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపిని ఎవరికీ షేర్ చేయకూడదని, ఓటీపి భద్రత ముఖ్యమని; బ్యాంక్ మోసాలైన మీ క్రెడిట్ కార్డు పరిమితి పెంచుతామంటూ వచ్చే ఫోన్ కాల్స్‌పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని; ఫోన్ ద్వారా వచ్చే అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మవద్దని; బ్యాంకు సంబంధిత పనులు ఏవైనా ఉంటే ఫోన్ కాల్స్ ద్వారా కాకుండా మీ దగ్గరలో ఉన్న బ్యాంకుశాఖకు వెళ్లి మేనేజర్‌ని కలిసి వివరాలు తెలుసుకోవలం సురక్షితమని స్పష్టం చేశారు.

రామచంద్రరావు అరెస్టుకు నిరసనగా బిజెపి ధర్నా

వై జంక్షన్‌లో ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు, కార్యకర్తలు

సైఫాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అరెస్టును ఖండిస్తూ అనేక మంది బిజెపి నాయకులు, కార్యకర్తలు హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అరెస్టులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే చింత రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలను పాలకపక్షం అక్రమంగా అరెస్టు చేస్తుందని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. రాజకీయ కక్షసాధింపు లను వెంటనే నిలిపివేయాలని, ప్రజాస్వామ్య పరిపరక్షణ కోసం బిజెపి పోరాటం కొనసాగిస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అమర్ నాథ్, అజయ్‌కుమార్, వెంకటస్వామి, ప్రసాద్, కన్నాయాదవ్, నర్సింగ్ ముది రాజ్, రవీందర్‌గౌడ్, రమేష్‌యాదవ్, కేశబోయిన శ్రీధర్ పాల్గొన్నారు.

కమనీయం రమణీయ...లక్ష్మీచెన్నకేశవుల కల్యాణం

చాంద్రాయణగుట్ట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : పాతబస్తీ చాంద్రాయణ గుట్ట కేశవగిరిపై వెలసిన స్వయంభుః శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం కల్యాణ మండపంలో ఆదివారం స్వామిఅమ్మవార్ల కల్యాణం కమనీయం... రమణీయంగా జరిగింది. ఆలయ మాజీ చైర్మన్లు జుర్కి రాజేందర్, జుర్కి సంతోషీరాణిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కంజర్ల ప్రతాపాచార్యులు, అర్చకులు కంజర్ల ప్రణయ్ కుమారాచార్యులచే లక్ష్మీ చెన్నకేశవుల కల్యాణం మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య కనుల పండువగా నిర్వహించారు. నాగేశు, నవీన్, వీరశెట్టి రవితేజ దంపతులు, దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యులు జె.అర్చన, కె.బబిత, పి. మల్లికార్జున్‌గౌడ్, భక్తుల జేజేధ్వానాల మధ్య చెన్నకేశవస్వామి లక్ష్మీదేవి మెడలో మంగళ సూత్రధారణ చేశారు. అనంతరం ఒకరికపై ఒకరు తలంబ్రాలు పోసుకున్నారు. అర్చక స్వాములు నూతన దంపతులకు కర్పూర నీరాజనాలిచ్చారు. నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఉత్సవంలో ఆలయ ప్రతినిధులు రవి రాహుల్ పాల్గొన్నారు.

హనుమంతుడి వాహనంపై ఊరేగిన శ్రీవారు

హనుమంతుడి వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి హనుమంతుడి వాహణంపై మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజనం భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహన సేవ కోలాహలంగా ముందుకు సాగింది. భక్తులు అడుగడుగునా స్వామికి హారతు లిచ్చి దర్శించుకున్నారు. ఇక ఆదివారం రాత్రి వెంకటేశ్వరస్వామిని గజ వాహనంపై ఊరేగించారు. భక్తజనసందోహం మధ్య ఈ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వాహన సేవలో ఎల్‌ఎసీ అధ్యక్షుడు ఏవి రెడ్డి, ఏఈవో రమేష్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్

నాచారం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : హెచ్‌ఎంటీ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరాఘవేంద్రనగర్ కాలనీ ప్రవేశద్వారం వద్ద రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ కాలనీవాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో నాచారం ప్రాంతంలో సుమారు రూ.9 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. ఆ పనులు ఒక్కొక్కటిగా ప్రారంభమవుతున్నాయని పేర్కొన్నారు. అలాగే జీహెచ్‌ఎంసీ చివరి స్టాండింగ్ కమిటీలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి మేరకు నాచారం రైతు బజార్‌లో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి రూ.3కోట్లు, ఎర్రగుంటలోని హిందూ శ్మశానవాటికను వైకుంఠధామంగా అభివృద్ధి చేయడానికి రూ.2.90 కోట్ల అనుమతులు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో ఈ రెండు పనులకు టెండర్లు పూర్తికాగానే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అదనంగా హెచ్‌ఎంటీనగర్ పెద్ద చెరువును రూ.30 కోట్లతో సుందరీకరించినట్లు, త్వరలోనే చెరువును పూర్తిగా ఖాళీ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర నగర్ కాలనీవాసులు మక్తాల శేఖర్ గౌడ్, సంఘం యాదగిరి, విట్టల్ యాదవ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

దిల్‌షుక్‌నగర్‌లో "వైశ్యరాజు జ్యూయెలర్స్‌ను ప్రారంభిస్తున్న అనుపమ పరమేశ్వరన్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు తదితరులు

దిల్‌షుఖ్‌నగర్‌లో "వైశ్యరాజు జ్యూయెలర్స్" నూతన షోరూమ్

ప్రారంభించిన సినీనటి అనుపమ పరమేశ్వరన్

హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

నగరంలోని దిల్‌షుఖ్‌నగర్‌లో "వైశ్యరాజు జ్యూయెలర్స్" నూతన షోరూమ్ ప్రారంభమైంది. ఈమేరకు ఆదివారం ప్రముఖ సినీనటి అనుపమ పరమేశ్వరన్ చేతుల ప్రారంభించారు. దిల్‌కుష్ ఆభరణాలు, ఆహ్లాదకర ఆఫర్లతో దిల్‌సుఖ్‌నగర్ మెయిన్‌రోడ్డులో వైశ్యరాజు జ్యూయెలర్స్ ఘనంగా ఆరంభమైంది. ఈ సందర్భంగా మొదటి కొనుగోలును జామి భోజరాజు చేసి శుభారంభాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు మాట్లాడుతూ తమకు హైదరాబాద్‌లో ఇది రెండవ బ్రాంచ్ కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే అద్భుతమైన డిజైన్లు, విస్తృతశ్రేణుల కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ప్రారంభోత్సవ ఆఫర్‌గా అన్ని రకాల 22 కెటి బంగారు ఆభరణాలపై ప్లాట్ 6 శాతం తరుగుకే ఆభరణాలును పొందవచ్చునని తెలిపారు. వివిఎస్ క్లారిటీ, ఈఎఫ్‌కలర్, ఐజిఐ సర్టి ఫైడ్ డైమెండ్ 49,500 నుంచి ప్రారంభమవు తుందని అలాగే సాధారణ వెండి వస్తువులపై తరుగు, మజూరి లేదని జిఎస్టీ సైతం కస్టమర్ తరపున తామే చెల్లిస్తామన్నారు.

అలాగే కిలో వెండి వస్తువులు కొనుగోలుపై కెజికి 15000 వరకు తగ్గింపు ఉంటుందని ఈ ఆఫర్ కొన్నిరోజులు మాత్రమేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అద్భుత ఆఫర్లను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ వైశ్యరాజు ఫల్గుణరాజు, డైరెక్టర్లు వైశ్యరాజు నరేష్ రాజు, వైశ్యరాజు కిరణ్ కుమార్‌రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హనుమంతు ముదిరాజ్

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 22(ప్రభాతవార్త) : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతుముదిరాజ్ డిమాండ్ చేసారు. ఆదివారం విద్యానగర్ లోని యూనియన్ కార్యాలయంలో సమావేశం జరిగింది. సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. హనుమంతుముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలందరికీ మేనిఫెస్టో హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం, ఆర్టీసీ ఉద్యోగులను విస్మరించడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టిజిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగులను వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలి, పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను అమలు చేయాలి, బకాయి ఉన్న అన్ని రకాల పేమెంట్లను వెంటనే చెల్లించాలి, డబుల్ డ్యూటీలకు డబుల్ వేతనం అందించాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా పెరిగిన పని భారాన్ని తగ్గించడంతో పాటు కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించాలి. వెల్ఫేర్ బోర్డులను రద్దు చేసి, యూనియన్లకు వెంటనే అనుమతులు ఇవ్వాలన్నారు.

24న చలో సెక్రటేరియట్...

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో 24న నిర్వహించే చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని హనుమంతుముదిరాజ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల నుంచి టీజేఎంయూ నాయకులు, కార్మికులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వాములయ్య, ఉపాధ్యక్షులు గోలి రవీందర్, జాయింట్ సెక్రటరీ పీకే మూర్తి, రాష్ట్ర కార్యదర్శులు అతిక్, చంద్రశేఖర్, నరేందర్, రీజినల్ నాయకులు రాజయ్య, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి మరియు వివిధ జోనల్, రీజినల్, డిపోల అధ్యక్ష కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

ఉద్యోగుల బదిలీలను ఆధార్‌కార్డు చిరునామా ఆధారంగా చేపట్టాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) : ఉద్యోగుల బదిలీలను వారి ఆధార్ కార్డు చిరునామా ఆధారంగా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా ఉండేలా (స్థానికతను గుర్తించి) చేపట్టాలని భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ కోరారు. ఆదివారం జీహెచ్‌ఎంసీ ని మూడు మున్సిపల్ కార్పొరేషన్లుగా విభజించిన నేపథ్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ని భారతీయ మజ్దూర్ సంఘ్ ముఖ్య నాయకులు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ విభజన తర్వాత ఉద్యోగులు, కార్మికుల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై కమిషనర్‌తో చర్చించారు. ముఖ్యంగా ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో స్థానికతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. సుదూర ప్రాంతాలకు బదిలీచేయడం వల్ల కార్మికులు ఎదుర్కొనే ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించి ఉద్యోగుల స్థానికత సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

24న గ్లోబల్ ఎడ్యూకేషన్ ఫెయిర్

హైదరాబాద్, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:

విదేశాలలో ఉన్నత విద్యను అభ్య సించాలని కలలుకంటున్న విద్యార్థులకు యూనిఎక్స్‌పర్ట్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24న సోమజిగూడలోని కార్యాలయంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించబడనుంది. అమెరికా, యూకే, కెనడా, ఆస్ట్రేలి యాలో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది ఒక సువర్ణావకాశమని ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈమేరకు ఆదివారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఫెయిర్‌లో 60కి పైగా విశ్వవిద్యాలయాలు పాల్గొననున్నాయని తెలిపారు. విద్యార్థులకు ఉచిత కౌన్సిలింగ్, ప్రాసెసింగ్, స్పాట్ అడ్మిషన్లు, 60 శాతం వరకు స్కాలర్షిప్‌లు లభిస్తాయన్నారు. యూనివర్సిటీ ఎంపిక, అప్లికేషన్ వివరాలు, వీసా గైడెన్స్, దుబాయ్‌లో పూర్తి సమయం ఉద్యోగాలతో చదువుకోవాలనుకుంటున్న విద్యార్థులు కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. అలాగే ఇక్కడ మాక్ ఇంటర్వ్యూలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9912328645ను సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

అస్తిత్వభావజాలం నిరంతరం కొనసాగాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 22(ప్రభాతవార్త): అస్తిత్వ భావజాల ప్రచారం నిరంతరం కొనసాగాలని, నిబద్ధత ఉన్నవారితో సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ కే. సీతారాం రావు అన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం (టాస్క్) ఆవిర్భావ సమావేశంలో సీనియర్ పాత్రికేయులు టంకశాల అశోక్‌తో కలిసి మాట్లాడారు. తెలంగాణ అస్తిత్వాన్ని కోల్పోవాలని కోరుకునే వర్గాలు, తెలంగాణ వాదుల మధ్య భావజాల ఘర్షణ కొనసాగుతోందని అన్నారు. ఈ సవాల్‌ను ఓపికగా, క్రమబద్ధంగా ఎదుర్కొనాల్సిన అవసరం ఉందని, దీనికి జయశంకర్ స్ఫూర్తి మార్గదర్శకమని తెలిపారు. టంకశాల అశోక్ మాట్లాడుతూ అస్తిత్వ భావజాల వ్యాప్తి నిరంతర ప్రక్రియ కావాలన్నారు. వ్యతిరేక వర్గాల వాదనలు కొందరిని ప్రభావితం చేసే అవకాశ మున్నందున సమాజంలో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. అస్తిత్వ పరిరక్షణ కోసం ముందుగా వర్క్‌షాప్ నిర్వహించి కార్యాచరణ రూపొందించాలని ప్రతిపాదించారు. సీనియర్ జర్నలిస్ట్ పరాంకుశం వేణుగోపాల స్వామి మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పాటుకు ముందు సమాజం సంక్షోభాన్ని ఎదుర్కొందని, మీడియా బలహీనతతో పాటు రాజకీయ పరిమితుల వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ బాధ్యత మరింత పెరిగిందన్నారు. టాస్క్ కన్వీనర్‌గా డాక్టర్ ఎర్రోజు శ్రీనివాస్, కోకన్వీనర్లుగా హెచ్.రవీందర్, ఎం.సురేష్‌కుమార్ నియమితులయ్యారు. ముఖ్య సలహాదారుగా ప్రొఫెసర్ సీతారాం రావు, గౌరవ సలహాదారులుగా టంకశాల అశోక్, పి. వేణుగోపాలస్వామి, జి. వెంకటేశ్వర్లు వ్యవహరించనున్నారు. సమావేశంలో పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయండి

వడ్డేపల్లి రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మూసాపేట్ చైతన్య బస్తీలోని మైసమ్మ, ఎల్లమ్మ తల్లి ఆలయాలలో యాదవ్‌బస్తీకి చెందిన మల్లన్న స్వామి ఆలయంలో నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయో పరిశీలిస్తూ బస్తీ వాసుల కోరిక మేరకు ఆలయ నిర్మాణం జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించి సమీక్ష నిర్వహించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మల్లన్న స్వామి, అమ్మవార్ల ఆలయ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేసి భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించేలా తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. అలాగే ఆలయ అభివృద్ధికి తన వంతుగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు.

మన్‌కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి...

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : భారత ప్రధాని నరేంద్ర మోడీ మనసులోని మాటలతో రూపొందిన మన్ కీ బాత్ కార్యక్రమం 131వ ఎపిసోడ్‌ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆదివారం మూసాపేట్ డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీలో, డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు హాజరై ప్రధాని సందేశాలను శ్రద్ధగా విన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశ ప్రజలతో నేరుగా సంభాషిస్తూ సమాజ నిర్మాణానికి అవసరమైన విలువలు, యువతకు స్ఫూర్తినిచ్చే అంశాలు, మహిళా శక్తి, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి అంశాలపై చేసిన సూచనలు ప్రతి ఒక్కరు అమలు చేయాల్సినవేనని తెలియజేస్తూ ప్రధాని పిలుపు మేరకు పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర స్వామి, డివిజన్‌లోని సీనియర్ బిజెపి నాయకులు మల్లేష్ గౌడ్, కర్క డాకయ్య, సద్గుణ రెడ్డి, శోభారాజన్, నాగరాజు, సతీష్ చారి, భాస్కర్, రమేష్ నాయర్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘాలు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

కెపిహెచ్‌బి కాలనీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : స్థానిక అసోసియేషన్లు ప్రజా సమస్యలపై దృష్టిసారించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బాలనగర్ డివిజన్ డి సంజీవయ్య కాలనీ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఆదివారం రమేష్‌ను నియోజకవర్గ పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్‌లో కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. అధ్యక్షుడిగా ఆరెపుల సాయి ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా మంత్రి వినోద రావు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్ష్మణ్ ట్రెజరర్‌గా అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, థామస్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

పోస్టల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ ఆధ్వర్యంలో పోస్ట్‌మెన్, ఎంటిఎస్ యూనియన్స్ ధర్నా

ధర్నాచౌక్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న పోస్టల్ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పోస్టుమెన్, ఎంటీఎస్ యూనియన్స్ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో పోస్టల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ ఆధ్వర్యంలో పోస్ట్‌మెన్, ఎంటీఎస్ యూనియన్స్ తెలంగాణ సర్కిల్ సిబ్బంది సమస్యలపై పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ఏఐపిఈయూ పీఎం, ఎంటీఎస్ యూనియన్ సర్కిల్ సెక్రటరీ ఎం.మధుసూదన్‌రావు, ఎన్‌యూపిఈ పిఎం, ఎంటిఎస్ యూనియన్ సర్కిల్ సెక్రటరీ ఎం.కృష్ణ, బిపిఈఏ (బిఎంఎస్) పిఎం, ఎంటిఎస్ యూనియన్ సర్కిల్ సెక్రటరీ ఎస్.కె.లాల్‌మియాలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్టల్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, సిబ్బందిపై అధిక పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన సేవా నిబంధనలు అమలుచేయాలని, ఉద్యోగుల హక్కులు, గౌరవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. పలుమార్లు సమస్యలపై యూనియన్ నేతలు సంబంధిత అధికారులను కలసి విజ్ఞప్తి చేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని అధికారులు ఇప్పటికైనా పోస్టల్ సిబ్బంది న్యాయమైన సమస్యలపై, సానుకూలంగా స్పందించకపోతే, పోస్టల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ తమ తదుపరి కార్యాచరణను ప్రకటించి, అవసరమైతే నిరవధిక సమ్మెకు వెళ్లేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహ్మద్, అశోక్, సీహెచ్ వెంకటయ్య, వై.ప్రసాద్, శ్రీకాంత్, రావూఫ్, శ్రీనివాసచారి, పి3 నాయకులు ఏ.శ్రవన్ కుమార్, వెంకన్న, ఎం.కిషోర్, ఎంఎస్ బేగ్, బండి జయరాజు, ఎం.వెంకటేశ్వరరావు, జే.కిషన్ మరియు పోస్టల్ శాఖలోని ఇతర అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంటీఎస్ యూనియన్ నేతలు

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గాజుల సౌందర్య

అడ్డగుట్ట అభివృద్ధికి ఎంపీ నిధులు విడుదల చేయాలి

అడ్డగుట్ట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ఎంపీ నిధులు కేటాయించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ బిజెపి డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య, జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని ఆర్‌ఆర్‌సీ గ్రౌండ్, టీచర్స్ కాలనీ, తుకారాంగేట్ హనుమాన్ దేవాలయం వరకు సీసీరోడ్డును ఏర్పాటు చేయాలని, రోడ్లు, డ్రైనేజీ శాశ్వత మరమ్మత్తులకు నిధులు విడుదల చేయాలని కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట బిజెపి నాయకులు శివనప్రసాద్, గెల్లు ఉదయ్ యాదవ్, హంసరాజ్, శివలింగం, రాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్ నిషాన్ యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని



శ్యామ్ నిషాన్ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

అడ్డగుట్ట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని పాట్ మార్కెట్‌లోని మహేంద్రహిల్స్‌లోని హనుమాన్ దేవాలయం వరకు నిర్వహించిన శ్యామ్‌నిషాన్ యాత్రను ఆదివారం మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు రాజ్‌కుమార్ సోనీ, ప్రమోద్, మనోజ్ సోనీ, అరుణ్, మనీస్ పాల్గొన్నారు.

పాదయాత్ర చేస్తున్న మాజీ కార్పొరేటర్‌కు వినతి

ట్రాక్టర్‌ను సీజ్ చేసిన అటవీశాఖ అధికారులు

అక్రమ ఇసుక ట్రాక్టర్ సీజ్

ధారూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : ధారూర్ అటవీ రేంజ్ పరిధిలో అక్రమంగా ఇసుక ు తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. యాలాల మండలం రాస్నం సెక్షన్ పరిధిలోని సంగాయిపల్లి వద్ద అధికారులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టుబడింది. ప్రాథమిక విచారణలో ఈ ట్రాక్టర్ ధారూర్ మండలం డి.కె. తండా గ్రామానికి చెందిన పరుశురాం అనే వ్యక్తికి చెందినదిగా గుర్తించిన అధికారులు, దానిని స్వాధీనం చేసుకుని ధారూర్ అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతంలోని సహజ వనరుల ు అక్రమంగా తరలించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ తనిఖీల్లో సెక్షన్ ఆఫీసర్ కనకరాజుతో పాటు సిబ్బంది ఆఫ్రిద్, ఉమెర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పదంగా ఒరిస్సా కూలీ మృతి

ధారూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: అనుమానస్పదంగా కూలీ మృతిచెందిన సంఘటన ధారూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన పంకజ్ గత ఏడాది కాలంగా ధారూరు మండల కేంద్రంలోని భవానీ దాబాలోటీ స్టాల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత రెండు రోజులుగా పంకజ్ పనికి రాకపోవడంతో, ఆదివారం ఉదయం దాబా యజమాని పవన్ ఉంటున్న గదికి వెళ్లి విచారించారు.

అక్కడ ఉన్న తోటి కూలీల ను పంకజ్ ఎక్కడ అని అడగగా, అత ను ఇంకా నిద్రపోతున్నాడని వారు తెలిపారు. దీంతో పంకజ్ (40)వద్దకు వెళ్లి నిద్ర లేపేందుకు ప్రయత్నించగా, అత ను ఎంతకూ పలకలేదు. దీంతో వికారాబాద్ ఆసుపత్రి తరలించారు. అక్కడ ఉన్న డ్యూటీ డాక్టర్లు పరిశీలించగా పంకజ్ అప్పటికే మృతి చెందాడు అని డాక్టర్లు తెలిపారు. హోటల్ యజమాని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న ధారూర్ ఎస్ఐ సున్నం రాఘవేందర్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతికి గల కారణాలపై ఆరాతీశారు. అనంతరం యజమాని పవన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 22,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో ఆదివారం విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన అయ్యబావి పాండుకు చెందిన ఎద్దు ఎప్పటిలాగె మేత మేసుకుంటూ వెళ్లి పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు తగిలింది. దీంతో ఎద్దుకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దువిలువ దాదాపు 50వేలు ఉంటుందని బాదితుడు తెలిపాడు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు.

ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాక్‌కు గురై మృతి చెందిన ఎద్దు

నేటి నుంచి సర్పంచ్‌లకు శిక్షణ

జిల్లెడు చౌదరిగూడ,ఫిబ్రవరి 22,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లకు సోమవారం నుంచి ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముచ్చింతల సర్జజయంతి కాంప్లెక్స్‌లో శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. మండలంలోని 24గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు తప్పని సరిగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పెర్కొన్నారు. ప్రతి ఒక్క సర్పంచ్ ముఖాన్ని అన్‌లైన్ ద్వారా ధృవీకరించనున్నట్లు ఆయన తెలిపారు. దీని ద్వారానే కేంద్ర ప్రభుత్వనిధులు మంజూరు అవుతాయని అన్నారు, అందువల్లన ప్రతి ఒక్క సర్పంచ్ తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: విద్యుత్ డిసిడబ్ల్యు పనులు, కరెంట్ తీగల కింద చెట్లకొమ్మలు తొలగిస్తున్న కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి బాలాజీనగర్ ఫీడర్ పరిధిలోని బాలాజీనగర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కెవి అవుషాపూర్ ఫీడర్ పరిధిలోని అవుషాపూర్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కెవి యంనంపేట్ ఫీడర్ పరిధిలోని యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 3:30 గంటల వరకు, 11 కెవి డానో ఫీడర్ పరిధిలోని యంనంపేట్ పరిశ్రమలు, ఘణాపూర్ పరిశ్రమలు, ఫకీర్‌టెక్యాలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు, మాధారం ఫీడర్ ఎజిఎల్ పరిధిలోని మాదారంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు, రైతులు, కంపెనీల నిర్వహకులు గమనించి తమకు సహకరించాలని ఏఈ సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం..ప్రారంభం

లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో లబ్దిదారులతో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం చేయించిన వైనం

లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి మాట్లాడుతున్న అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీషకృష్ణారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్,పాల్గొన్న పలువురు కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు తుంకి రమేశ్, పలువురు నాయకుల దృశ్యం

శామీర్‌పేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిన విధంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరుచేసి నిర్మాణాలుపూర్తి చేస్తున్నట్లు, నిర్మించుకున్న వాటికి గృహప్రవేశాలు చేయటం జరుగుతుందని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీషకృష్ణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కాప్రభాకర్‌గౌడ్‌లు తెలిపారు. ఆదివారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవటంతో వారు ప్రారంభించి లబ్దిదారులు నవ్యరాజశేఖర్‌తో గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవటానికి ప్రభుత్వం 5లక్షల రూపాయలు మంజూరు చేసి నిర్మిస్తుందన్నారు. దశలవారీగ లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పొందిన వారు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తమ పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఆర్థికంగా వెనకబడిన నిరుపేదలకు ఇళ్లు లేని వారికి సిఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించటానికి మంజూరు చేయటం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల కుటుంబ సభ్యుల్లో గృహప్రవేశంతో సంతోషం నిండిందని ఆనందతో ఉన్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ కంటం శిరీషకృష్ణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్‌లు అన్నారు. దీనిలో పాల్గొన్న వారందరిని లబ్దిదారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, అలియాబాద్ మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు నేమూరి స్వప్నరాంప్రసాద్, తలారి మౌనికబాబు, ముద్దం సుదాకర్‌రెడ్డి, సామల జశ్వంత్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మేడ్చల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంటం రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల పాండు, చాట్లపల్లి నర్సింగ్‌రావు, చిలుగురి మల్లేశ్, భూమిరెడ్డి నవీన్‌రెడ్డి, తంటం యాదగిరి, కొమ్ము వినోద్, ఇనాయత్, కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

..గ్రామాలను దత్తత తీసుకుని సేవా కార్యక్రమాలు చేపడుతా..రాష్ట్రకాంగ్రెస్ నాయకులు నక్కాప్రభాకర్‌గౌడ్

శామీర్‌పేట మండల పరిధిలోని (జిహెచ్‌ఎంసి పరిధిలో) ఉన్న గ్రామాలతో పాటు, అలియాబాద్ మున్సిపాల్టీ పరిదిలోని గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధితో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తానని అందరికి అందుబాటులో ఉంటూ ఆరోగ్యం పరంగా ఆపద ఉన్నా, సమస్యలు ఉన్నా పరిష్కరించటానికి తన వంతు సహకారం, సేవా కార్యక్రమాలు చేపడుతానని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పర్యటించిన ఆయన రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా చూస్తానని, అదే విధంగా అభివృద్ధితో పాటు తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.

పేదలకు సంబంతింటి సౌకర్యం కల్పించటానికే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు

..రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కాప్రభాకర్‌గౌడ్

..జిహెచ్‌ఎంసి పరిభిలోని ఉప్పరిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం

..ఘనంగా జరిగిన గృహప్రవేశ కార్యక్రమం

..పాల్గొన్న జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి

శామీర్‌పేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: పేదల జీవితాల్లో వెలుగు నింపటానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మించి స్వతింటి కలను నెరవేరుస్తూ లబ్దిదారులను గృహప్రవేశాలు చేయించటం చారిత్రాత్మకమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్ అన్నారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని (జిహెచ్‌ఎంసి పరిధిలోని) ఉప్పరిపల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డితో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్ ప్రారంభించారు. ఉప్పరిపల్లిలో ఇద్దరు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావటంతో నిర్మించుకున్న వాటిని వారు ప్రారంభించారు. లబ్దిదారులు పొలమొల్ల జ్యోతి, బొక్క సాలెమ్మలతో వారు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్ మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు వీటిలో ఇద్దరు లబ్దిదారులు నిర్మించుకుని గృహప్రవేశాలు చేసుకోవటం సంతోషంగ ఉందన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాలకు గృహవసతి కల్పించటానికి సిఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు ఇవ్వటం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం 5లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు విడతల వారీగ లబ్దిదారులకు ఆ రూపాయలు అందజేయటం జరుగుతుందన్నారు. పేదల జీవితాల్లో వెలుగు నింపటానికి ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను మిగతా లబ్దిదారులు కూడ త్వరగా నిర్మించుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గృహ ప్రవేశాల తరువాత ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు ఇంటి సౌకర్యం కల్పించినందుకు లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేశారు. పాల్గొన్న వారిని లబ్దిదారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా ఆర్టీఏ బి.జైపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు బి.నాగమణి, ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, ఆర్.శ్రీనివాస్‌యాదవ్, జి.బాబు, ఎ.భానుచందర్, బి.భూపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభించి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కాప్రభాకర్‌గౌడ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు లబ్దిదారుల దృశ్యం

నేడు శామీర్‌పేటలో శ్రీమల్లిఖార్జునస్వామి జాతర



.శామీర్‌పేటలో మల్లన్న జాతరకు ఎమ్మెల్యే మల్లారెడ్డిని ఆహ్వానించిన బిఆర్‌ఎస్ నాయకులు ఎం.ఐలయ్యయాదవ్, దాసరి బాబు, వంగ వెంకట్‌రెడ్డి,తదితరుల దృశ్యం

శామీర్‌పేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: శామీర్‌పేటలో శ్రీమల్లిఖార్జునస్వామి జాతర సోమవారం జరుగుతున్నందున యాదవసంఘం వారు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు జాతరను పురస్కరించుకుని శ్రీమల్లి ఖార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12.45గంటలకు శ్రీస్వామి వారి కల్యాణం, 2గంటలకు అగ్నిగుండాలు, 4గంటలకు బోనాల ఊరేగింపు జాతర కార్యక్రమాలు జరుగనున్నాయి. దీంతో శామీర్‌పేట యాదవసంఘం వారు శ్రీమల్లిఖార్జునస్వామి జాతరను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ జాతరకు మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డిని స్థానిక బిఆర్‌ఎస్ నాయకులు ఎం.ఐలయ్యయాదవ్, దాసరి బాబు, వంగ వెంకట్‌రెడ్డి, బి.వెంకటేశ పలువురు వెళ్లి ఆహ్వానించారు. వీరితో పాటు పలు పార్టీల నాయకులు, భక్తులు కూడ పాల్గొననున్నారు.

మల్లన్న స్వామి ఆశీస్సులతో అందరికి మంచి జరగాలి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

నందిగామ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: నందిగామ మండలం మామిడిపల్లి గ్రామంలో

మల్లన్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి కల్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని భగవంతుని వేడుకున్నారు.మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరికి మంచి జరగాలని వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,మొదల్లగూడ సర్పంచ్ అరుణ రాజు,నాగులపల్లి సర్పంచ్ రాధికాశోక్ రెడ్డి,మాజీ పిఎస్ చైర్మన్ విట్టల్,మాజీ ఎంపీటీసీ కాట్న మాధవి రవీందర్,మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి,ఉపసర్పంచ్ రాజు బీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ,వెంకటేశ్వర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి ప్రభు,అనితఅశోక్,శ్రీకాంత్,ఉషామహేష్ రెడ్డి,మమతకిరణ్ గౌడ్,

ఏఐ సమ్మిట్‌ను అడ్డుకోవడం సరైందికాదు

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద్‌రెడ్డి

వికారాబాద్,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : ఇటీవల దేశ రాజధానిలో జరిగిన ఎఐ సమ్మిట్‌ను యువజన కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని, అంతర్జాతీయ ఎఐ సమిట్ వద్ద దేశ ప్రతిష్ట ను యూత్ కాంగ్రెస్ నాయకులు దిగజార్చారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎఐ టెక్నాలజీ ప్రాధ్యానత ను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, ఎఐ టెక్నాలజీలో విప్లవాత్మకంగా అభివృద్ధి చేయడానికి అధిక నిధులు కేటాయించిందన్నారు. ఢిల్లీలో జరిగిన ఎఐ సమ్మిట్ 100 దేశాలకు పైగా ప్రతినిధులు, ప్రధాన మంత్రులు, ఎఐ రంగానికి చెందిన నిపుణులు హాజరు అయ్యారని తెలిపారు. భారత దేశం రూపొందించిన ఎఐ విజయాల ు ఈ సమ్మిట్‌లో ప్రదర్శించారని చెప్పారు. ఎఐ టెక్నాలజీ ఫలితంగానే ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతుండగా అన్ని భాషలలో అ నువాదమైందని తెలిపారు. 2047 వరకు భారత దేశం అగ్రరాజ్యంగా ఎదగడానికి చేసే ప్రయత్నంలో భాగంగా ఎఐ టెక్నాలజీ, ఐటి రంగం, ఎయిర్ అండ్ స్పేస్ టెక్నాలజీ, మెడిసన్ టెక్నాలజీల ు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ రంగాలలో భారత దేశాన్ని అగ్ర రాజ్యం చేయడానికిఇలాంటి సమ్మిట్ల ు నిర్వహిస్తున్న సంగతి మనందరికీ తెలుసని చెప్పారు. భారత దేశంతో ఇతర దేశాలు సఖ్యతగా ఉండాలన్న ఆలోచనకు వచ్చిన సమయంలో భారత మండపంలో జరిగిన ఎఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన అర్థ నగ్న ప్రదర్శన అంతర్జాతీయ స్థాయిలో కించపరిచే విధంగా ఉందన్నారు. భారత దేశాన్ని టెక్నాలజీ రంగంలోనే కాకుండా అట్టడుగు స్థాయి వ్యక్తుల మౌళిక వసతులైన ప్రతి పేద వానికి ఇల్లు, మరుగు దొడ్డి, ప్రతి ఇంటికి నల్ల ద్వారా నీరు, ప్రతి పేద వాడికి ఆరోగ్య భీమా కార్డులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. 70 ఏండ్లు దాటినా ప్రతి వ్యక్తికి ఉచిత వైద్యం, అసంఘటిత కార్మికుల పెన్షన్, ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతా ద్వారా అందరికి ఇ న్సూరెన్స్ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రతి గ్రామంలో వీధి దీపాలు, రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు తదితర అభివృద్ధి ప నుల ు మోడీ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తుందన్నారు. విబి జీ రామ్ జీ పథకం ద్వారా గ్రామీణ మౌళిక వసతుల కల్పనకు గ్రామ పంచాయతీ కే అధికారం ఇచ్చినట్లు తెలిపారు. దేశ అభివృద్ధి తోపాటు సామాన్య ప్రజలకు మేలు జరిగేలా పని చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ పార్టీలకు అతీతంగా మద్దతు తెలుపాలని ఆయన కోరారు.

వరి సాగుపై రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

షాబాద్ మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర

షాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : వరి సాగు చేస్తున్న రైతులు సకాలంలో పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడి సాధించాలని షాబాద్ మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర సూచించారు. షాబాద్ మండల పరిధిలో ఆదివారం సాగులో ఉన్న యాసంగి వరి పంటలను పరిశీలించి పత్రిక ప్రకటన విడుదల చేశారు. యాసంగి వరి పైర్లు ప్రస్తుతం ఎక్కువ శాతం పిలక దశలో ఉన్నాయని, నాటిన 15 20 రోజులకు రెండవ దఫాగా ఎకరానికి వేసే 30 కిలోల యూరియాతో పాటు 100 గ్రాముల కార్బెండాజిమ్ 25 + మాంకోజెబ్ 50 మిశ్రమ శిలీంద్రనాశిని కూడా కలిపి బురద పొలంలో సమానంగా కల్లుకోవాలని తెలిపారు. ఇలా చేయడం వల్ల యాసంగిలో ఆశించే కాండం కుళ్లు నివారించవచ్చని, కొన్ని ప్రాంతాల్లో జింక్ లోపం వల్ల ఆకుల మీద త్రూప్పు రంగు మచ్చలు ఏర్పడి మొక్కలు ఎదుగుదల లోపిస్తాయని తెలిపారు. ముఖ్యంగా చౌడు భూముల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుందని, దీని నివారణకు జింక్ సల్ఫేట్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. యాసంగిలో కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున దీపపు ఎరలు, సోలార్ దీపాలు లేదా లింగాకర్షణ బుట్టలను అమర్చుకుని రెక్కల పురుగుల ఉధృతిని గమనించాలని, పిలక దశలో ఎకరానికి మూడు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసి, వారానికి ప్రతి బుట్టలో 2530 పురుగులు లేదా అంతకుమించి పడితే తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నారుమడిలో ఒకవేళ గుళిక వేయకపోతే, 2025 రోజుల వయసున్న పిలకదశలో ఉన్న వరి పైరులో ఎకరానికి కార్బోఫ్యూరాన్ 3బి గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4బి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4బి గుళికలు 4 కిలోలు 25 కిలోల ఇసుకతో కలిపి సమానంగా పైరుకు చల్లుకోవాలన్నారు. అగ్గితెగులు గమనించినట్లయితే నివారణకు ఐసోప్రోథయోలెన్ 1.5 మీ. లీ లేదా ట్రైసైక్లోజోల్ + మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని, ఆకుమచ్చ దశలోనే ఈ తెగులను నివారించుకోవాలని లేకపోతే మెడవిరుపు ఆశించి అధిక నష్టం కలిగించే అవకాశం ఉందని తెలిపారు. ప్రధాన పొలంలో 1520 రోజులలోపు ఉన్న వరి పైరులో కలుపు నివారణకు ఎకరానికి సైహలోఫాప్ పి బ్యూటైల్ + పెనాక్సులామ్ 750800 మి.లీ లేదా మెట్ సల్ఫ్యూరాన్ మిథైల్ + క్లోరోమ్యూరాన్ ఇథైల్ 8 గ్రా. లేదా ఇథాక్సి సల్ఫ్యూరాన్ + ట్రయఫామోన్ 90 గ్రా. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని, గడ్డి జాతి మరియు వెడల్పాకు కలుపు మొక్కల నివారణకు 1520 రోజులలోపు సైహలోఫాప్ పి బ్యూటైల్ ఎకరానికి 300 మి.లీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. సకాలంలో పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టితే అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. రైతుల సందేహాలు, సూచనల కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు

కోట్‌పల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త; మానసిక పరిస్థితి బాగలేక ఒంటిపై పెట్రోల్ పోసుకోని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి. మోత్కుపల్లి గ్రామానికి చెందిన దుర్గంచెర్వు అశోక్, అనంతయ్య, రమేష్, రవిలు నాల్గురు అన్నదమ్ములు వారు హైదరాబాద్‌లోని నివాసం ఉంటున్నారు. ఇందులో ముగ్గురు అశోక్, అనంతయ్య, రమేష్‌లకు పెళ్ళిలు అయ్యాయి. రవి వయస్సు (30) అన్నలతో పాటు హైదరాబాద్‌లో ప్రైవేటు జాబ్ చేస్తు జీవనం సాగిస్తున్నారు.

రవి కొన్ని రోజుల నుంచి మానసిక స్థితి బాగ లేకపోవడంతో మోత్కుపల్లి గ్రామానికి వచ్చి నివాసం ఉంటున్నాడు. శనివారం నాడు సాయంత్రం 5, గంటల ప్రాంతంలో గ్రామంలోని హనుమాన్ మందిరంలో పెట్రోల్ తెచ్చుకోని ఒంటిపై పెట్రోల్ పోసుకోని తగలబెట్టుకున్నాడు వెంటనే స్థానికులు గమానించి మంటలు ఆర్పి వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రవి అన్న అశోక్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శైలజ పేర్కొన్నారు.

నిస్వార్థంగా సేవచేసే నాయకుడే నిజమైన నాయకుడు

-- మాజీ హాకా చైర్మన్ పరియాద కృష్ణమూర్తి

పెద్దేముల్, జనవరి 22, ప్రభాతవార్త : ప్రజలకు నిస్వార్థంగా సేవచేసే నాయకుడే నిజమైన నాయకుడని.. అందుకు ఉదాహరణ పెద్దేముల్ స్వర్గీయ చిట్టెపు ప్రకాష్‌రెడ్డి అని మాజీ హాకా చైర్మన్ పరియాద కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ స్కూల్ ఆవరణలో మండలానికి చెందిన మాజీ జెడ్పిటీసీలను, మాజీ ఎంపీపీలను, తాజా మాజీ ప్రజా ప్రతినిధులను, ప్రస్తుత చిట్టెపు ప్రకాష్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన తనయుడు చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ స

మహిళా శక్తికి ఘన సత్కారం

- విజయవాడలో శ్రీ శక్తి పురస్కార్ కార్యక్రమం

హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వ సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో మహిళలకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. వేదిక వ్యవస్థాపకురాలు కొల్లి రమాదేవి సారధ్యంలో మార్చి 1వ తేదీన విజయవాడలోని బాలోత్సవ భవన్, రాఘవయ్య పార్క్ వద్ద ఈ వేడుక జరగనుంది. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలకు శ్రీ శక్తి పురస్కారంతో పాటు పట్టాభిషేకం నిర్వహించనున్నారు. హుస్నాబాద్ నియోజక వర్గంలో సమాజ హితానికి అంకితభావంతో సేవలందిస్తున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి సేవలను గుర్తించి ఆమెను ప్రత్యేకంగా సత్కరించేందుకు నిర్వాహకులు తనను ఆహ్వానించారు. మహిళల సాధికారతకు ప్రతీకగా నిలిచే ఈ కార్యక్రమంలో మహిళలు, సాహితీ కళాభిమానులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేయాలని విశ్వ సాహితీ కళా వేదిక ప్రతినిధులు పిలుపునిచ్చారు.

కార్పొరేట్‌కు ధీటుగా గురుకులాలలో విద్య

హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: కార్పొరేట్‌కు ధీటుగా బిసి గురుకులాలలో న్యాయమైన విద్యను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని బిసి గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త రాజేశం అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం ఎస్ మహాత్మజ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కామన్‌మెనూద్వారా మంచి పోషకాహారం అందిస్తున్నామని అన్నారు. ప్రభుత్వంకల్పించిన సదుపాయాలను విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. బాలికలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు మంచి స్థానంలో ఉండి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. అనంతరం వచ్చిన ప్రముఖులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ కందితిరుపతిరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ వీణాచందన, ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

క్రాంతి కుటుంబానికి ప్రశాంతిరెడ్డి పరామర్శ

చేర్యాల,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త: జనగామ మున్సిపల్ 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ నీరటి రజిని,యువజన కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బోనసి క్రాంతి మామ నీరటి లింగం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు,యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ఆదివారం మృతుడి స్వగ్రామమైన చేర్యాల మండలం కడవేర్గు గ్రామంలో మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబాన్ని పరామర్శించారు . ప్రశాంత్‌రెడ్డి వెంట యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ బందిగ,పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్,మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్,సీనియర్ నాయకులు రాగుల శ్రీనివాస్ రెడ్డి, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ తాటికొండ సదానందం,యువజన కాంగ్రెస్ నాయకులు అందెనాని బాబు, ఆరుట్ల వినీత్,భూమని బాలరాజు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నడ్డివిరుస్తోంది

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై ధర్నా,రాస్తారోకో

కొండపాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త: యాసంగి రైతుబంధును వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కుకునూరు పల్లి లో రాజీవ్ రహదారిపై ధర్నా ,రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్, మం డల సర్పంచుల ఫోరం అధ్య క్షుడు ఆకుల భద్రప్ప మాట్లా డుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్స రాలు గడుస్తున్నా ఐదు పంటలకు వేయాల్సి నటువంటి రైతుబంధు రెండు పంటలకే వేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతులు దులుపుకుందని విమర్శించారు .కరోనా కష్టకాలంలో సైతం రైతులకు రైతుబంధువేసి రైతు లను ఆదుకున్న ఘనత కెసి ఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతుల పక్షపాతిగా ఉంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల నడ్డివిరుస్తుందన్నారు. రైతుబంధు రాక అరకొర కరెంటుతో రైతులు ఎన్నో కష్టాలు పడుతున్నా పట్టించుకోకుండా సిఎం రేవంత్ రెడ్డి బడాకాంట్రాక్టర్లకు మాత్రం వేలకోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తూ రైతులకు రైతుబంధు వేయకపోవడం దుర్మార్గమైనచర్య అన్నారు. రైతులను ఏడిపించిన ఏప్రభుత్వం అయినా బాగుపడదన్నారు. ఇప్పటికైనా వెంటనే యాసంగి రైతుబంధును విడుదల చేసి రైతులకు నిరంతరాయం కరెంటును ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కార్యక్రమంలో సర్పంచులు బూడిద రమేష్ గౌడ్,బూరుగు మధు మోహన్,డబ్బేటా భాస్కర్,దమ్మకుపల్లి కర్ణాకర్,సున్నం సుదర్శన్,శిల్పా నర్సింలు,కనకవ్వ ఐలయ్య,మాజీ సర్పంచులు బచ్చల మైపాల్,కిరణ్ కుమార్ చారి,కనుక రాజ్,మాజీ ఎంపిటిసి భూములు గౌడ్,కొంతం రాజు,నరసింహులు గౌడ్,రిప్పల స్వామి ,గొడుగు కిషన్,నాగరాజు,చరణ్ ఆయాగ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పద్మశాలి కౌన్సిలర్లకు సన్మానం

సదాశివపేట,ఫిభ్రవరి 22, (ప్రభాతవార్త): స్థాని క చేనేత సహకార సంఘం భవనం నందు నూతనంగా ఎన్నుకోబడిన పద్మశాలి కౌన్సిలర్లను సన్మానించడం జరిగింది. 26వ వార్డు అవర్డ శివరాజు పాటిల్ లింగాయత్,ఒకటవ వార్డు న్యాలం అర్జున్ ఫణి కృష్ణ,నాగుల మానెమ్మ రాములు,వైద్యం ప్రియాంక పవన్ కుమార్,బిట్ల నికిత ప్రేమ్ కుమార్,మరియు పద్మశాలి పెద్దలను పద్మశాలి సేవా సమాజం అధ్యక్షుడు మేకల జనార్దన్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింతా ఆనంద్ కుమార్ మరియు పాతకేరి అధ్యక్షుడు చిల్వరి రవి కార్యదర్శి కొంగరి ప్రభు,కోస్గి నర్సింలు.గొల్ల కేరి అధ్యక్షుడు గుజ్జరి ఆంజనేయులు కార్యదర్శి మధునాల నర్సింలుహాట్కరి పేట అధ్యక్షుడు అడ్డగట్ల మనోహర్ కార్యదర్శి ఎన్నం మల్లేశం,లోపలి కోట అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ కార్యదర్శి విజయ్ కుమార్‌మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వనాథం చికుర్తి అంబయ్య గాజుల కృష్ణ భీమనపల్లి నర్సింలు చిలువరి మల్లేష్ సోమశంకర్ మధునాల నర్సింహులు మేనేజర్ చిలువరి వెంకటేశం గోనె శంకర్ కృష్ణ నాగుల విజయకుమార్ సగం రాములు, శ్రీనివాస్ కోట రవీందర్ విశ్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు నిమ్మాయిల మల్లేశం చింతా జనార్దన్ పద్మా మాణిక్యం వైద్యం శ్రీశైలం ప్రభాకర్ శ్రీనివాస్ మల్లేశం నర్సింలు, రుమాల కృష్ణ చింత ఆదర్శ కుమార్ నాగారం రాము పండాల జగన్నాథం చింతాశేఖర్ నాగారం శివశంకర్‌తదితర సభ్యులు హాజరై ఘనంగా సన్మానించడం జరిగింది.

వేద మంత్రాలతో సుల్తానాబాద్‌లో ఆధ్యాత్మికం

-నేత్ర పర్వంగా విగ్రహ, శిఖర, ధ్వజస్థంభ ప్రతిష్టాపనలు

సిర్గాపూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని సుల్తానాబాద్ గ్రామం ఆదివారం వేద బ్రాహ్మణుల వేద మంత్రాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో నంది విగ్రహ ప్రతిష్టాపన, హనుమంతుడి ఆలయానికి శిఖర, ధ్వజస్థంభ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు, హోమాలు, శాస్త్రోక్త క్రతువులు కనులపండువగా జరుపుకున్నారు. గ్రామంలోని నిర్వహించిన పూజా కార్యక్రమాలకు గ్రామస్థులతో పాటు గ్రామం నుంచి అత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు తమ పిల్లా పాపలతో గ్రామానికి చేరుకోవడంతో గ్రామంలో సందడి నెలకొంది. పూజా కార్యక్రమాలకు పరిసర గ్రామాల నుంచి భక్తులు చేరుకుని ఆలయంలో ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

వన మాతకు.. జనహారతి..

చిన్న జాతరను తలపించిన ఏడుపాయల...

వాహనాల నిలుపుదలతో రాకపోకలకు ఇబ్బందులు....

**పాపన్నపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ఃఃః